RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

సోమవారం 27 జూలై 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 325 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



## విద్యార్థుల డిమాండ్ న్యాయమైనదే

- 'విద్యార్థులపై జరిగిన క్రూరమైన దాడికి బాధ్యులెవరుల'
- అమిత్ షాకు రాహుల్ గాంధీ లేఖ
- జులై 20న నిరసనల్లో విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యపై కేంద్ర హోంమంత్రికి రాహుల్ గాంధీ లేఖ
- పెల్లెట్ గన్స్ వినియోగానికి అనుమతి ఇచ్చింది ఎవరో వెల్లడించాలని డిమాండ్

## ఉత్తర తెలంగాణ అభివృద్ధికి
# గేమ్‌చేంజర్

- ఆదిలాబాద్ విమానాశ్రయానికి రూ.2వేల కోట్లు మంజూరు
- ఆదిలాబాద్‌లో ప్రతిష్మాత్మక జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ ఏర్పాటు
- రూ.2,278.14 కోట్ల పరిపాలనా అనుమతి మంజూరు చేస్తూ ఉత్తర్వులు
- ప్రాజెక్టు కోసం మొత్తం 2,009.23 ఎకరాల భూమిని సేకరించనున్న ప్రభుత్వం



హైదరాబాద్

ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్ట్ కల సాకారం దిశగా అడుగులు పడుతోంది. ఈ నేపథ్యంలోనే ఆదిలాబాద్ జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ ఉత్తర తెలంగాణ అభివృద్ధికి గేమ్‌చేంజర్‌గా నిలుస్తుందని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. ఈ ఎయిర్‌ఫీల్డ్ ఏర్పాటుకు రూ.2,278.14 కోట్ల పరిపాలనా అనుమతి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ప్రాజెక్టు కోసం మొత్తం 2,009.23 ఎకరాల భూమిని సేకరించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆదిలాబాద్‌లో జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ ఏర్పాటుకు రూ.2,278.14 కోట్ల పరిపాలనా అనుమతి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం మొత్తం 2,009.23 ఎకరాల భూమిని సేకరించనున్నట్లు వెల్లడించారు. ఇందులో 1,609.23 ఎకరాలు భారత వైమానిక దళం (ఐఏఎఫ్) అవసరాల కోసం, - మిగతా3లో



## నత్తనడకన రేషన్ కార్డుల
# ఈ-కేవైసీ

- అప్రమత్తం కాకుంటే ఇబ్బందే
- 5, 8 ఏళ్ల పిల్లలకు ఈ-కేవైసీ మినహాయింపు
- వేలిముద్రలు లేని వారు బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని సూచన
- ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారు సమీప రేషన్ దుకాణాల్లో పూర్తిచేయాలి

హైదరాబాద్

రేషన్ కార్డుల ఈ-కేవైసీ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ప్రతి యూనిట్ లబ్ధిదారుడు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలని అధికారులు చెబుతున్నా, కొందరు స్పందించడం లేదు. ఈనెల చివరి వరకు గడువు ఉందని అధికారులు చెబుతున్నారు. అయితే గత వారానికి, ప్రస్తుత పరిస్థితిలో పెద్దగా మార్పు లేదని తెలుస్తోంది. ఐదేళ్ల వయసున్న - మిగతా3లో



## కార్గిల్ వీరుల శౌర్యం దేశానికి స్ఫూర్తి

- విజయ్ దివస్ వేళ ప్రధాని మోదీ నివాళి
- కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమర జవాన్లకు రాష్ట్రపతి, ప్రధాని మోదీ ఘన నివాళి
- అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో సైనికులు చూపిన పరాక్రమం దేశానికి గర్వకారణమని వ్యాఖ్య

## భారత రైల్వేలో కొత్త శకం

- విజయవంతంగా పరుగులు పెట్టిన హైడ్రోజన్ రైలు
- దేశంలో తొలి హైడ్రోజన్ రైలు ట్రయల్ రన్ విజయవంతం
- 1,200 కిలోమీటర్లు ప్రయాణించి 3,200 లీటర్ల డీజిల్ ఆదా
- పొగకు బదులుగా నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేసే టెక్నాలజీ
- ఇది పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానమని, మేధో హక్కులు భారత్‌వేనని ప్రకటన
- త్వరలోనే ఢిల్లీ మార్గంలోనూ ప్రయోగాత్మక పరుగులు



## ఎక్స్‌ప్రెస్‌లుగా ఆర్డినరీ బస్సులు



- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పల్లెవెలుగు బస్సులు ఎక్స్‌ప్రెస్‌లుగా
- అవసరం, డిమాండ్ పేరు చెబుతున్నఆర్టీసీ అధికారులు
- ఆర్డినరీ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం వల్ల ఆలస్యంగా గమ్యస్థానాలకు

హైదరాబాద్

ఆర్టీసీ అధికారులు పల్లెవెలుగు బస్సులను ఎక్స్‌ప్రెస్‌లుగా మార్చేస్తున్నారు. ఆర్డినరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ బోర్డులు పెడుతున్నారు. అవసరం, డిమాండ్ పేరుతో ప్రయాణికులను ఏమార్చుతున్నారు. దీంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు - మిగతా3లో




## పాక్ చేసే ఎలాంటి దుస్సాహసానికైనా ఊహించని స్థాయిలో బదులిస్తాం

- కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ద్రాస్‌లో అమర జవాన్లకు రక్షణ మంత్రి నివాళి
- భారత్ సార్వభౌమత్వాన్ని సవాలు చేసే ప్రతి చర్యకు కఠిన ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరిక
- కార్గిల్ యుద్ధం కేవలం సైనిక, దౌత్య విజయం మాత్రమే కాదు
- భారత జవాన్ల అజేయ సాహసం, అసాధారణ వీరత్వాన్ని ప్రపంచం మొత్తం చూసిన చారిత్రక ఘట్టం

## ఫారాలు తిరిగిస్తేనే
# ఓటు

- 'సర్' ఎన్యూమరేషన్ ఫారం తిరిగివ్వకుంటే ఓటు పోయినట్లే!
- ఎన్యూమరేషన్ పత్రాల సేకరణకు బీఎల్‌వోల అవస్థలు
- జోరందుకున్న సర్ డిజిటలైజేషన్ ప్రక్రియ
- ఎన్యూమరేషన్ పత్రాల సేకరణకు ఒక్కో ఇంటికి మూడుసార్లు వెళుతున్న బీఎల్‌వోలు



హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) డిజిటలైజేషన్ ప్రక్రియ జరుగుతోంది. ఇంటింటికి పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ పత్రాలను తిరిగి సేకరించేందుకు పలుచోట్ల బీఎల్‌వోలు అవస్థలు పడుతున్నారు. బూత్‌ల వారీగా ఉన్న ఓటర్లు, ఫామ్‌లను లెక్కల్లోకి తీసుకుని అన్నింటిని డిజిటలైజ్ చేయాల్సి ఉండగా, కొన్నిచోట్ల ఓటర్ల నుంచి స్పందన కరవైంది. ఆగస్టు 3తో గడువు తేదీ ముగిస్తుండటంతో అధికార యంత్రాంగం పూర్తిగా సర్ ప్రక్రియపైనే దృష్టి పెట్టింది. రాష్ట్రంలో పలుచోట్ల బూత్‌ల వారీగా పార్టీల ప్రతినిధుల సహకారంతో బీఎల్‌వో (బూత్ లెవల్ అధికారులు) ఓటర్లకు సంబంధించిన వివరాలను డిజిటలైజ్ చేస్తున్నారు. అందుబాటులో లేని, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన, మృతిచెందిన వారి వివరాలను పొందుపర్చి, తొలగింపు జాబితాలో ఎంటర్ చేయాల్సి ఉంటుంది. అయితే కొంతమంది ఓటర్లు - మిగతా3లో

## 114 రఫేల్ యుద్ధ విమానాల డీల్

- ఫ్రాన్స్ నుంచి క్లారిటీ వచ్చేది అప్పుడే!
- 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు ప్రతిపాదన పంపిన భారత్
- ఆగస్ట్ నెల మధ్య నాటికి అధికారిక సమాధానం ఇవ్వనున్న ఫ్రాన్స్
- 94 రఫేల్ ఫైటర్ జెట్లు భారత్‌లోనే తయారయ్యే అవకాశం



# కంది, తోగర్‌పల్లి, గ్రామాల్లో ఘనంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరణ

తెలంగాణ రక్షణ సేన (ఎ=నా) సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీ కలబ్‌గూర్ దయాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కంది మండలం కంది గ్రామం, కొండాపూర్ మండలం తోగర్‌పల్లి మరియు గ్రామాల్లో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కలబ్‌గూర్ దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితక్క పిలుపు మేరకు పంచజన్య సిద్ధాంతాలతో ప్రతి ఊరు, ప్రతి వాడలో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండాను ఎగురవేస్తూ పార్టీ అజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లి, తెలంగాణ ఆత్మగౌరవం, ప్రజా హక్కులు, సామాజిక న్యాయం మరియు ప్రజా సంక్షేమం కోసం నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతామని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసి సంగారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తెలంగాణ రక్షణ సేనను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెండా పండుగ ఇన్‌చార్జి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పరిశీలకులు మురళీకృష్ణ, శంకర్ నాయక్, అలాగే పార్టీ నాయకులు కంది ప్రదీప్, ధనుష్, వేణు, సురేష్, సందీప్, అరవింద్, అరుణ్, అనిల్, శివ, అఖిల్, భరత్, ఎం. రాహుల్ యాదవ్, బి. వేణు, డి. శివకుమార్, ఎం.డి. జుబేర్, ఎ. హర్ష, ఎం.డి. ఆసిఫ్, ఎం.డి. ముజ్జు, గొప్పల్ రెడ్డి, మనోజ్ రెడ్డి, రజనీకాంత్, కృష్ణమోహన్, సాయికాంత్ గౌడ్, శరణ్ నితిన్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, యువత, మహిళలు మరియు పార్టీ కార్యకర్తలు



పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాలను విజయవంతం చేసి, తెలంగాణ రక్షణ సేనను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని సంకల్పించారు.

# తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారోత్సవం మరియు మొదటి కార్యవర్గ సమావేశంలో

**నర్సింగ్ ఆఫీసర్లకు కనీస వేతనం 40,000/- రూపాయలు అమలు చేయాలి: తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్**

**ఎల్. బి. నగర్, మహాన్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ( రాజ్ నాయక్ ):లిజూలై 26** తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ ఆసుపత్రులు, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్స్‌లో పనిచేస్తున్న నర్సింగ్ ఆఫీసర్లకు కనీస వేతనం 40,000/- రూపాయలు నెలకు తక్షణమే అమలు చేయాలని తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ప్రస్తుతం అనేక ప్రైవేట్ ఆసుపత్రుల్లో నర్సింగ్ ఆఫీసర్లకు కేవలం 12,000 రూపాయల నుండి 18,000 రూపాయల వరకు మాత్రమే వేతనం చెల్లిస్తున్నారని సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. అదే సమయంలో రోజుకు 10 నుండి 12 గంటల పాటు పనిచేయిస్తున్నప్పటికీ ఓవర్ టైమ్ చెల్లింపులు లేకపోవడం, వారాంతపు సెలవులు ఇవ్వకపోవడం, పీఎఫ్, ఇఎస్ఐ వంటి ప్రాథమిక హక్కులు అమలు చేయకపోవడం జరుగుతోందని పేర్కొంది. ఇవి భారత కార్మిక చట్టాల స్పష్టమైన ఉల్లంఘనేనలని సంఘం తెలిపింది. ఇటీవల పార్లమెంట్‌లో 13-02-2026న ఇచ్చిన సమాధానం ప్రకారం, ప్రైవేట్ రంగ నర్సుల వేతనాలు ప్రభుత్వ నర్సులకు సమానంగా లేదా సమీపంగా ఉండాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాల ఆధారంగా నిపుణుల కమిటీ సిఫారసులు రాష్ట్రాలకు పంపినట్లు వెల్లడించింది. ఈ నేపథ్యంలో నర్సింగ్ ఆఫీసర్లకు కనీస వేతనం 40,000/- రూపాయలు అమలు చేయాలని, ఓవర్ టైమ్ చెల్లింపులు, పీఎఫ్, ఇఎస్ఐ, వారాంతపు సెలవులు తప్పనిసరి చేయాలని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, చట్టాలను ఉల్లంఘిస్తున్న ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. నర్సులు ప్రజల ప్రాణాలను కాపాడే కీలక బాధ్యత నిర్వహిస్తున్నారని, వారికి గౌరవప్రద జీవనం కోసం తగిన వేతనం ఇవ్వడం అత్యవసరమని పేర్కొంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మెయిన్ లీడర్స్ రాష్ట్రగౌరవ అధ్యక్షుడు ఎం.రాము, రాష్ట్రప్రెసిడెంట్ ఎన్. సూర్యనారాయణ, సింగపురం బిందు, రమ్య, కార్యదర్శి బి.వెంకటేష్, కోశాధికారి జి. అనీల్ కుమార్, న్యాయ సలహాదారులు భారతి, సహాయ కోశాధికారులు సి. లత, కె. మధు, కార్యనిర్వాహక అధ్యక్షులు జె. టీకారం, అంబేద్కర్, ఎస్ కె. గౌస్,





సంయుక్త కార్యదర్శులు శ్రేయ, వై. ప్రసాద్, పి.నరేష్, ముఖ్య సలహాదారులు డి.గురు, వెంకట్, కోఆర్డినేటర్ రమేష్, రాష్ట్ర మీడియా కన్వీనర్ మామిడి సతీష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విక్రమ్-1 విజయానికి షాద్‌నగర్ యువ శాస్త్రవేత్త నిఖిల్ మద్దూరి కీలక సేవలు

**షాద్‌నగర్,మహాన్ న్యూస్ జూలై 26:** భారత ప్రైవేట్ అంతరిక్ష రంగ చరిత్రలో మైలురాయిగా నిలిచిన విక్రమ్-1 రాకెట్ విజయవంతమైన ప్రయోగంలో షాద్‌నగర్‌కు చెందిన యువ ఏరోస్పేస్ శాస్త్రవేత్త నిఖిల్ మద్దూరి కీలక పాత్ర పోషించారు. స్కైరూట్ ఏరోస్పేస్ రూపొందించిన విక్రమ్-1 రాకెట్ మిషన్ కంప్యూటర్‌కు అవసరమైన అత్యంత కీలకమైన నావిగేషన్ సాఫ్ట్‌వేర్ రూపకల్పన, అభివృద్ధిలో ఆయన విశేష ప్రతిభ కనబరిచారు. నిఖిల్ మద్దూరి ఐఐటీ ఖరగ్‌పూర్‌లో బీటెక్ పూర్తి చేసి, ఎరాస్మస్ ముండస్ స్కాలర్‌షిప్ ద్వారా జర్మనీలోని జూలియస్ మాక్సిమిలియన్స్ యూనివర్సిటీ, స్వీడన్‌లోని ఎల్‌టీయూ యూనివర్సిటీల్లో స్పేస్‌మాస్టర్ కోర్సు అభ్యసించి డబుల్ మాస్టర్స్ డిగ్రీలు పొందారు. అనంతరం భారత రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏడీఏ)లో ఏరోస్పేస్ శాస్త్రవేత్తగా పనిచేసి, ఎల్‌సీఏ తేజస్ యుద్ధ విమానాల అభివృద్ధి కార్యక్రమాల్లో సేవలందించారు. గత ఆరు సంవత్సరాలుగా స్కైరూట్ ఏరోస్పేస్‌లో గైడెన్స్, నావిగేషన్ అండ్ కంట్రోల్ (జీఎన్‌సీ) ఇంజనీర్‌గా పనిచేస్తున్న నిఖిల్, విక్రమ్-1 మిషన్‌లో కీలకమైన నావిగేషన్ అల్గారిథమ్ అభివృద్ధికి నాయకత్వం వహించారు. రాకెట్‌లోని వివిధ సెన్సార్ల నుంచి వచ్చే సమాచారాన్ని విశ్లేషించి రాకెట్ దిశ, వేగం, స్థానాన్ని ఖచ్చితంగా అంచనా వేసే విధంగా ఈ సాఫ్ట్‌వేర్ పనిచేస్తుంది. ఈ నావిగేషన్ వ్యవస్థను గతంలో స్కైరూట్ సంస్థ అభివృద్ధి చేసిన విక్రమ్-ఎస్ సబ్-ఆర్బిటల్ రాకెట్‌పై విజయవంతంగా పరీక్షించారు. 2022లో జరిగిన ఆ ప్రయోగం విజయంతో భారత ప్రైవేట్ అంతరిక్ష రంగానికి కొత్త దిశ లభించింది. ఇటీవల విజయవంతంగా ప్రయోగించిన విక్రమ్-1 భారతదేశపు తొలి పూర్తిస్థాయి ప్రైవేట్ ఆర్బిటల్ ఉపగ్రహ ప్రయోగ వాహనంగా గుర్తింపు పొందింది. ఈ చారిత్రక విజయానికి నిఖిల్ మద్దూరి అందించిన సాంకేతిక సహకారం పట్ల శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. కళారంగంలోనూ ప్రతిభ అంతరిక్ష శాస్త్రవేత్తగా దేశానికి సేవలందిస్తున్న నిఖిల్ మద్దూరి, చిత్రలేఖనంపై కూడా ఆసక్తి కనబరుస్తున్నారు. యాక్రిలిక్ పెయింటింగ్‌ల ద్వారా ప్రకృతి, అంతరిక్షం వంటి విభిన్న అంశాలను కాన్వాస్‌పై ఆవిష్కరిస్తూ కళారంగంలోనూ తన ప్రతిభను చాటుతున్నారు. షాద్‌నగర్ ప్రాంతానికి చెందిన యువ శాస్త్రవేత్తగా దేశ అంతరిక్ష రంగంలో విశిష్ట


సేవలందిస్తూ, విజ్ఞానంతో పాటు కళారంగంలోనూ రాణిస్తున్న నిఖిల్ మద్దూరి నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.

# బోనాల తొట్టెల ఊరేగింపు గోల్కొండ అమ్మవారి ఉత్సవ గౌరవ అతిథి శ్రీ కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్

**మహాన్ న్యూస్ జూలై 26 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్** గోల్కొండ లో జరుగుతున్న శ్రీ జగదాంబికా బోనాల ఊరేగింపు ఉత్సవానికి గోల్కొండ అమ్మవారి బోనాల ప్రతినిధులు రాఘవ రాహుల్ వరుణ్ తేజ ఎల్ ఎన్ ఆర్ వారి ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ఉత్సవానికి గౌరవ అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు కృపాకటాక్షములు ఆయురారోగ్యములతో అందరు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు తది అనంతరము ఉత్సవాల అధికార ప్రతినిధులు శ్రీశైలం గౌడ్ ను శాలువాతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో శ్రీ వేమూరి రాములు గౌడ్ మరియు ఖ్యాతం అశోక్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నూతనముగా ఏర్పాటుచేసిన నాజ్ ది ఎలైట్ కారు స్టూడియో షాపును ప్రారంభించిన శ్రీ కూన శ్రీశైలం గౌడ్.

**మహాన్ న్యూస్ జూలై 26 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.**





కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ గారు ఈరోజు బౌరంపేట చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన నాజ్ ది ఎ సైట్ కార్ స్టూడియో షాపును ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా షాప్ యజమానికి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేసి వారి వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం ఆర్కే ట్రావెల్స్ అధినేత శ్రీ చంద్రమౌళి గారి 75 వ జన్మదిన వేడుకల్లో భాగంగా ప్రగతి నగర్ లోని నాన్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## కోనేరు రంగారావు గారి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్




ఈరోజు స్వర్గస్తులు కోనేరు రంగారావు గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం భారతీయ రాజకీయ నాయకుడు కోనేరు రంగారావు కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజకీయ నాయకుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మాజీ మంత్రి వ్యక్తిగత వివరాలు జననం 26 జూలై 1935 రోజున కృష్ణాజిల్లా గూడవల్లి గ్రామంలో జన్మించినారు మరణము 15 మార్చ్ 2010 రాజకీయ పార్టీ కాంగ్రెస్ పార్టీ జీవిత భాగస్వామి కోనేరు అలీసమ్మ సంతానం ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు మొత్తం హిందూ మతం పూణే రంగారావు 26 జూలై 1935 కృష్ణాజిల్లా గూడవల్లి గ్రామంలో జన్మించినాడు ఈయన తండ్రి తాతయ్య గూడవల్లి గ్రామానికి పంచాయతీ సర్పంచిగా రాజకీయ జీవితం ప్రారంభించిన రంగారావు సర్పంచిగా 10 సంవత్సరాలు పనిచేశారు ఆ తరువాత ఆ కంకిపాడు నియోజకవర్గం నుండి శాసనసభకు ఎన్నికై సామాజిక అభివృద్ధి శాఖ మంత్రి అయ్యాడు. ఈయన పురపాలక శాఖ లో మంత్రిగా పనిచేసినాడు కోట్ల విజయభాస్కర్ రెడ్డి హాయంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా కూడా ఉన్నాడు రంగారావు తిరువూరు నియోజకవర్గము నుండి కూడా శాసనసభకు రెండు పర్యాయములు ఎన్నికయ్యారు రంగారావు 15 మార్చ్ 2010 రోజున మరణించినాడు ఆయన సతీమణి కోనేరు అలీసమ్మ ఈ దంపతులకు ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు కోనేరు రంగారావు కమిటీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో భూ పంపిణీ కార్యక్రమాల అమలను పరిశీలించి ఈ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన సూచనలు చేసేందుకు ఏర్పాటు చేసిన కమిటీ ఏ రంగారావు కమిటీ ఈ కమిటీని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 1 డిసెంబర్ 2004 నాటి జీవో, ఎం, అశీ, 1091, లద్వారా ఏర్పడింది ఈరోజు కోనేరు రంగారావు గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ కోర్ కమిటీ సభ్యులు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కు ఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు కర్నాటి

## కర్ణాటక అక్రమ ప్రాజెక్టులతో తెలంగాణకు నీటి నష్టం

కృష్ణా, భీమా నదులపై బీఆర్ఎస్ బృందం పరిశీలన -- రైతులకు సాగునీరు అందే వరకు పోరాటం కొనసాగిస్తాం: మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ షాద్‌నగర్, మహాన్ న్యూస్ జూలై 26: కర్ణాటక ప్రభుత్వం కృష్ణా, భీమా నదులపై నిర్మిస్తున్న చెక్‌డ్యాంలు, బ్యారేజీలు, రిజర్వాయర్లను బీఆర్ఎస్ నాయకుల బృందం ఆదివారం పరిశీలించింది. మాజీ



మంత్రులు వి. శ్రీనివాస్ గౌడ్, డా. సి. లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటనలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ కూడా బృందంతో కలిసి కృష్ణా, భీమా నదులపై నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, కర్ణాటక ప్రభుత్వం కృష్ణా, భీమా నదులపై నిర్మిస్తున్న ప్రాజెక్టుల కారణంగా తెలంగాణకు రావాల్సిన నదీ జలాల ప్రవాహానికి తీవ్ర ఆటంకం ఏర్పడుతోందని ఆరోపించారు. హైడ్రాలిక్ గేట్ల ద్వారా నీటిని నిల్వ చేయడం వల్ల దిగువ ప్రాంతమైన తెలంగాణలో సాగునీటి కొరత తీవ్రంగా పెరుగుతోందని అన్నారు. ఆర్డీఎస్ (రాజోలిబండ డైవర్షన్ స్కీమ్) పరిధిలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో చేపడుతున్న నిర్మాణాల కారణంగా తుంగభద్ర జలాలు తెలంగాణకు చేరడం లేదని బీఆర్ఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నీటి కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటలు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. రానున్న యాసంగి సీజన్‌లో తెలంగాణ రైతులకు సాగునీరు అందేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, కర్ణాటకలో నిర్మిస్తున్న ప్రాజెక్టుల అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపట్టేలా ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతులకు సాగునీరు అందే వరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున ఉద్యమాన్ని కొనసాగిస్తామని అంజయ్య యాదవ్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో కృష్ణా, భీమా నదులపై నిర్మాణంలో ఉన్న చెక్‌డ్యాంలు, బ్యారేజీలు, రిజర్వాయర్లను ప్రత్యక్షంగా పరిశీలించి, పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని నాయకులు తెలిపారు.

# ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న పంకజ గోపీనాథ్ రావు ముందే గారికి అభినందనలు తెలుపుతూ కర్నాటి మనోహర్

ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న గౌరవ పంకజ గోపీనాథ్ రావు ముందే గారి పుట్టినరోజు సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం పంకజ గోపీనాథ్ బుడే జననము 26 జూలై 1979 మహారాష్ట్రకు చెందిన ఒక భారతీయ రాజకీయ నాయకురాలు ఆమె భారత దేశ మాజీ కేంద్ర క్యాబినెట్ మంత్రి మరియు మహారాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రివర్యులు దివంగత గోపీనాథ్ ముందే పెద్ద కుమార్తె ఆమె భారతీయ జనతా పార్టీ బిజెపి జాతీయ కార్యదర్శిగా ఉన్నారు మరియు మహారాష్ట్ర శాసనమండలిలో ఎమ్మెల్సీగా కూడా పనిచేస్తున్నారు ఆమె ప్రస్తుతం మూడవ ఫన్నీ వర్గంలో పశుసంవర్ధక శాఖ పర్యావరణ మరియు వాతావరణం మార్పుల శాఖ క్యాబినెట్ మంత్రిగా పనిచేస్తున్నారు. మహారాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ మంత్రి ప్రస్తుత పదవిలో ఉన్నారు 15 డిసెంబర్ 20 24 పదవీ బాధ్యతలు స్వీకరించారు మహారాష్ట్ర శాసనమండలి సభ ఉప నాయకురాలు ప్రస్తుత పదవిలో ఉన్నారు మహారాష్ట్ర శాసన మండలి సభ్యులు ప్రస్తుత పదవిలో ఉన్నారు భారత జాతీయ పార్టీ జాతీయ కార్యదర్శి ప్రస్తుత పదవిలో ఉన్నారు మహారాష్ట్ర ప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ప్రస్తుతం పదవిలో ఉన్నారు మహారాష్ట్ర ప్రభుత్వ మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి మహారాష్ట్ర ప్రభుత్వ భూకంపా పునరాభాష శాఖ మంత్రి మహారాష్ట్ర ప్రభుత్వ పర్యాటక శాఖ మంత్రి మహారాష్ట్ర ప్రభుత్వ పశుసంవర్ధక మత్స్య మరియు పాడి అభివృద్ధి శాఖ మంత్రి మహారాష్ట్ర ప్రభుత్వ నేల మరియు నీటి సంరక్షణ శాఖ మంత్రి మహారాష్ట్ర ప్రభుత్వ ఉపాధి హామీ శాఖ మంత్రి మహారాష్ట్ర ప్రభుత్వ ప్రజారోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి మహారాష్ట్ర శాసనసభ్యులు వ్యక్తిగత వివరాలు పుట్టింది 26 జూలై 1979 ప్రస్తుత వయసు 46 సంవత్సరములు పర్లి వైద్యనాథ్ మహారాష్ట్ర భారతదేశం జీవిత భాగస్వామి వివాహం 2001 సంబంధాలు ప్రీతం ఉండే సోదరి ప్రమోద్ మహజాన్ మామ పూనమ్ మహాజన్ కజిన్ తల్లితండ్రులు గోపీనాథ్ ముందే తండ్రి వృత్తి రాజకీయవేత్త సామాజిక కార్యకర్త బాల్యం పంకజముండే 1979 జూలై 26 రోజున గోపీనాథ్ ముండే మరియు ప్రజ్ఞా ముందే దంపతులకు వారి పెద్ద కుమార్తెగా జన్మించినారు ఆమెకు ప్రీతం ఉండే మరియు ఇద్దరు చెల్లెలు ఉన్నారు ఆమె తన గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది మరియు ఎంబీఏ కూడా కలిగి ఉన్నారు ఆమె ప్రమోద్ మహత్యం కోడలు మరియు రాహుల్ మహాజన్ పూనమ్ మహాజనులకు కజిన్ ఎన్సిసి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ధనుంజయ మండే కూడా ఆమెకు కజిన్ రాజకీయ జీవితం పంకజ్ముండే తండ్రి అయిన గోపీనాథ్ నుండి 1990 దశకంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు పంకజాముండే స్వయంగా మహారాష్ట్ర రాజకీయాలు అనేక కీలక పదవులను నిర్వహించారు ఆమె దేవేంద్ర ఫద్న విష్ మంత్రివర్గంలో గ్రామీణ అభివృద్ధి మహిళా శిక్ష సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేశారు తన రాజకీయ జీవితంతో పాటు ఆమె చక్కర కర్మాగారం మరియు బ్యాంకింగ్ వ్యాపారవేత్తగా కూడా గుర్తింపు పొందారు 2017లో ఆమె ది పవర్ఫుల్ పొలిటిషన్ అవార్డును అందుకుని మహారాష్ట్ర ప్రముఖ మరియు చురుకైన నాయకురాలిగా పేరు పొందింది 2012లో పంకజం ఉండే బీజేపీ యువజన విభాగమైన భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం కు రాష్ట్ర అధ్యక్షురాలిగా పనిచేశారు 2009లో పార్లీ నియోజకవర్గం నుండి మహారాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖను కేటాయించగా హామీ 31 అక్టోబర్ 2014న మహారాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు పంకజం ఉండే బీడ్ జిల్లాలోని పార్లీలో తన తండ్రి గోపీనాథ్ ముందే కోసం ఒక స్మారక చిహ్నాన్ని కూడా స్థాపించారు గోపీనాథ్ ఘడ్ అని పిలువబడే 20 అడుగుల ఎత్తున ఈ విగ్రహం వైద్యనాథ్ కో-ఆపరేటివ్ షుగర్ మిల్స్ ప్రాంగణంలో ఉంది మరియు దీనిని అమిత్ షా మరియు దేవేంద్ర ఫన్వీస్ ప్రారంభించారు గోపీనాథ్ గుడ్ ప్రతిష్ట ద్వారా కరువు సహాయం నైపుణ్య అభివృద్ధి మరియు విద్యా స్కాలర్షిప్లు వంటి అనేక సామాజిక కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి గోపీనాథ్ ముందే ఏడవ వర్ధంతి సందర్భంగా భారత ప్రభుత్వం ఆయన గౌరవార్థం ఒక ప్రత్యేకమైన తపాలక కవర్ను ఆవిష్కరించింది మహారాష్ట్రలోని దళితులు మరియు అనగారిన వర్గాలకు పార్టీని చేరువ చేయడానికి గోపీనాథ్ ముందే చేసిన ప్రయత్నాలను హైలైట్ చేస్తూ ఈ కవులను బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మరియు కేంద్ర టెలికం మంత్రి రవిశంకర్ ప్రసాద్ వర్చువల్గా ప్రారంభించారు 2022లో అంకయ్య ఉండే నాయకత్వంలోని బీడు జిల్లా నగర పంచాయతీ ఎన్నికలలో బిజెపి విజయం సాధించింది 4 నగర పంచాయతీలలోనూ గెలిచి బిజెపి అగ్ర పార్టీగా అవతరించింది అని ఆమె సమర్థవంతమైన నాయకత్వాన్ని మరియు ప్రజల మద్దతును ప్రదర్శించింది సెప్టెంబర్ 23లో ఆమె రాష్ట్రంలోని 10 జిల్లాల్లో ఉన్న




11 పూజ్యమైన జ్యోతిర్లింగా మరియు శక్తి పీఠాలు ఆలయాలను సందర్శించింది శివశక్తి పరిక్రమ అని పవిత్ర యాత్రను గౌరవపూర్వకంగా ప్రారంభించింది ఆమె యాత్ర పొడువున ప్రజలు ఆమెకు ఘన స్వాగతం పలికారు మరియు ఉత్సాహ ఫలితమైన మద్దతును అందించారు పంకజముండే 2024 సార్వత్రిక ఎన్నికలలో బీడ్ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసింది నేషలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఎన్సీపీకి చెందిన బజరంగ్ మనోహర్ సోను అనే చేతిలో ఓడిపోయారు 12 జులై 24న పంకజముండే మహారాష్ట్ర శాసనమండలి ఎన్నికలలో విజయం సాధించారు ఆమె బిజెపి జాతీయ కార్యదర్శిగా మరియు మధ్యప్రదేశ్ ఇన్చార్జిగా కూడా పదవి కలిగి ఉన్నారు వ్యక్తిగత జీవితం పంకజ అమ్మ పాలు వేణు వివాహం చేసుకుంది ఈ దంపతులకు ఆర్య మాన్ అనే ఒక కుమారుడు ఉన్నాడు ఆమె తన తండ్రిపై లోకనేత గోపీనాథ్ ముందే అనే పేరుతో ఒక ఫోటో బయోగ్రఫీని రచించింది ఆమె మహారాష్ట్రలోని ఆధిపత్య వంజరి వర్గానికి చెందిన రాజకీయ నాయకురాలు మరియు భారతీయ జనతా పార్టీలో కీలకపాదం నిర్వహించారు ఈరోజు గౌరవ పంకజముండే గారి జన్మదినము సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేపీసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం అందరివాడు మీ కర్నాటి

# గార్లపాటి రఘుపతి రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్


**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు స్వర్గస్తులు గార్లపాటి రఘుపతి రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం గార్లపాటి రఘుపతి రెడ్డి తెలంగాణ విముక్తి పోరాట యోధుడు నిజం రాచరిక పాలన నుంచి హైదరాబాద్ను విముక్తి చేసేందుకు పాఠశాల స్థాయి లోనే సాయుధ పోరాట ఉద్యమంలో పాల్గొని ఉరిశిక్ష ఖరారై చివరి క్షణాల్లో రద్దయిన వారు రఘుపతి రెడ్డి ఒకరు జననం గార్ల రఘుపతి రెడ్డి రామాంజపురం నల్గొండ జిల్లా తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో మరణం 26 జూలై 20 20 రామాంజపురం నల్గొండ జిల్లా తెలంగాణ రాష్ట్రం పేరు పడ్డది తెలంగాణ పోరాట యోధుడు తండ్రి నారాయణరెడ్డి జననం విద్యాభ్యాసం ఉమ్మడి నల్గొండ జిల్లా రామానుజాపురం కు చెందిన పోలీస్ పటేల్ నారాయణరెడ్డి దంపతులకు రఘుపతి రెడ్డి జన్మించినాడు శాలిగౌరారం నల్గొండ హైదరాబాద్ ఈశాన్య నగర్ లోని మిడిల్ స్కూల్ నారాయణగూడ లోని కేశవ మెమోరియల్ స్కూల్లో చదివాడు ఉద్యమం రఘుపతి రెడ్డి స్కూలు చదువుల సమయంలోనే ఉస్మానియా విశ్వవిద్యాలయం, విద్యార్థులు నిజాం రాజ్యాన్ని భారత ప్రభుత్వంలో కలపాలిని హైదరాబాద్ స్టూడెంట్ యూనియన్ తరపున ఉద్యమం చేశారు వారిని అణిచి వేయడానికి పోలీసులు లాటి చారి టీఆర్ఎస్ రబ్బర్ బుల్లెట్ ప్రయోగించారు అది చూసిన రఘుపతి రెడ్డి తాను కూడా ఉద్యమంలో పాల్గొనాలని అనుకున్నాడు చదువు మానేసి జనగామ జిల్లాలోని కల్లెం గ్రామానికి వెళ్లి కాంగ్రెస్ పార్టీలో చేరి ఉద్యమంలో పాల్గొన్నారు ఉద్యమకారులపై పోలీసులు దాడులు జరపడంతో మల్లి హైదరాబాద్కు వచ్చి చదువు కొనసాగించాడు కొంతకాలం తర్వాత సొంత ఊరికి వచ్చి సాయుధలంలో చేరి చురుకుగా పనిచేసే దళ నాయకుడిగా మారాడు మోత్కూరు అడ్డగోడూరు కాంచనపల్లి అమ్మబోలు వంటి గ్రామాలలో దళ ప్రచారంతో పాటు పటేల్ పట్వారి భూములు వ్యక్తి చాకిరి తాలూకా ఒప్పంద పత్రాలను తగలబెట్టడం వాళ్ళ దగ్గర ఉన్న బర్మా తుపాకీలను తీసుకురావడం వంటి పనులు చేశాడు ఉరిశిక్ష రద్దు సాయిధ పోరాటంలో పాల్గొన్నందుకు అక్కినేపల్లిలోని దురహత్య కేసులో రఘుపతి రెడ్డిని భువనగిరిలో అరెస్టు చేసి రెండు నెలలు నల్గొండ సబ్ జైల్లో బంధించారు రఘుపతి రెడ్డికి ఉరిశిక్ష విధించింది ఈ ఉరిశిక్ష పడ్డ వారిలో నల్గొండ జిల్లా కేతేపల్లి మండలంలోని కొప్పోలుకు చెందిన నంద్యాల శ్రీనివాస్ రెడ్డి నల్గొండ జిల్లా అప్పాజీపేట చెందిన ఎర్రబోతు రాంరెడ్డి కడవెండి కి చెందిన నల్ల నర్సింలు అనే 15 సంవత్సరాల యువకులు కూడా ఉన్నారు 1951 జనవరి 21 22 తేదీలలో ఉరిశిక్ష అమలు చేయాలని హైకోర్టు తీర్పు ఇవ్వడంతో ముషీరాబాద్ జైల్లో ఉరిశిక్షకు ఏర్పాటు చేశారు ఈ ఉరిశిక్ష గురించి విదేశీ పత్రికలు కూడా కథనాలు ప్రచురించాయి అది చూసిన ఇంగ్లీష్ న్యాయవాది డిఎన్ ప్రిట్ భారతీయ దేశం వచ్చి అప్పటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ ను కలిసి వీరి తరపున వాదించగా భారత ప్రభుత్వం వాటిని అంగీకరించి పురి శిక్షణ రద్దుచేసి యావత్ జీవ కారగారి శిక్షగా మార్చింది 1956లో రఘుపతి రెడ్డి విడుదల అయ్యారు రచనలు తన ఉద్యమ జీవితం ఉరిశిక్ష రద్దు మొదలైన అంశాలతో ఉరికంభం ఎక్కబోతు తిరుగు వచ్చిన అనే పుస్తకాన్ని రచించాడు ఈ పుస్తకం 2019 సెప్టెంబర్ 11న తెలంగాణ అమరవీరుల సుమారు ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం వార్షికోత్సవ సభలో ఆవిష్కరించబడింది ఈ కార్యక్రమంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు బూరుగుల నరసింహరావు జైన్ మల్లయ్య గుప్త చందమనేని హనుమంతరావు తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి పాల్గొన్నారు వీరి మరణం రక్తంలో ఇన్ఫెక్షన్ సమస్యతో 20 20 జూలై 26 సాయంత్రం రామానుజపురంలోని



స్వగృహంలో మరణించారు మీరు గార్లపాటి గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేపీసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు కర్నాటి

## కొర్లపాటి శ్రీరామ్ మూర్తి గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

కొర్లపాటి శ్రీరామమూర్తి



కొర్లపాటి శ్రీరామమూర్తి

ఈరోజు స్వర్గీయ కుర్లపాటి శ్రీరామ్ మూర్తి గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం కొర్లపాటి శ్రీరామ్ మూర్తి గారి జననము 17 అక్టోబర్ 2029 మరణము 26 జూలై 2011 రోజున మరణించిన విమర్శకుడు సాహితీ పరిశోధకుడు కవి నాటకరత్న దర్శకుడు ప్రైవేట్ సామర్థ్యాన్ని ప్రదర్శించిన విజ్ఞాన కానీ ఆచార్య కొర్లపాటి శ్రీరామ్మూర్తి వి వసంతాలు మించి చరిత్ర ఉన్న తెలంగాణ సాహిత్యం లో శోధించి సాధించిన మహత్తర ఇతివృత్యాలలో ప్రచురించిన రచనల సంఖ్య స్వల్పమే తనలోని సృజన శీలతను అధ్యయన దిశగా కొత్తదారులు పట్టించిన పరిశోధక మేధావి ఆచార్య కోరలపాటి శ్రీరామ్మూర్తి ఆయన విలువరించిన పరిశోధన గ్రంథాలకు గౌరవ సూచకంగా కేంద్ర సాహిత్య అకాడమీ 2009లో ప్రతిష్టాత్మక లక్ష రూపాయల నగదు బహుమతి అందించింది భాష పురస్కారం ఆయన్ని వరించింది జననము 17 అక్టోబర్ 1929 మరణము 26 జూలై 2011 అప్పటి వయస్సు 81 సంవత్సరంలో ఇతర పేర్లు కొర్లపాటి శ్రీరామ్మూర్తి ప్రసిద్ధి విమర్శకుడు సాహితీ పరిశోధకుడు కవి నాటక కర్త దర్శకుడు ప్రవక్త కథకుడు మరియు అధ్యాపకుడు భార్య వెంకటరమణమ్మ తండ్రి కుర్లపాటి మన్యం తల్లి రత్నమని జీవిత విశేషాలు తూర్పుగోదావరి జిల్లా అంబాజీపేట తాలూకా కొర్లపాటి పాలెం లో కొర్లపాటి మన్యం రత్నమని దంపతులకు మూడో సంతానంగా 70 అక్టోబర్ 20 29 రోజున శ్రీరామ్ మూర్తి జన్మించినారు స్కూల్ ఫైనల్ చదువుతుండగా అకస్మాత్తుగా తండ్రి మరణం తన తోబుట్టువులు ఐదుగురిలో శ్రీరామ్ నడిపి వాడు అమ్మకు తోడుగా ఇంటిని చెక్కజిద్దడానికి శ్రీరామ్ చదువును త్యాగం చేయాల్సి వచ్చింది తాతల కాలం నుంచి పునికి పుచ్చుకున్న జ్యోతి శాస్త్ర విద్యకు తోడు పూర్వీకులనుంచి సంక్రమించిన వ్యవసాయాన్ని చేసుకుంటూ వచ్చిన తండ్రి అకాల మరణంతో ఆ కుటుంబం బరువు బాధ్యతలు యుక్త వయసులో ఉన్న శ్రీరామ్ భుజాల మీద పడ్డాయి అప్పుడప్పుడు నాన్నతో పొలానికి వెళ్లి వ్యవసాయం చూసుకోవడమే గాని గడ్డిపరకంతా సాయం చేసి ఎదగడు కానీ తప్పలేదు పాలేరులను కూలీలను పెట్టి తాను వ్యవసాయం చూసుకుంటూ పొలం గట్ల మీద కూర్చొని పుస్తకాల్లో మునిగిపోయేవాడు సాహిత్య గ్రంథాలు చదువుకుంటూ రచన వ్యాసంగం కొనసాగించేవాడు అలా మూడేళ్లు గడిచాక శ్రీరామ్ ఉన్నత చదువులకు అవకాశం దొరికింది కాకినాడలోని పీటి కాపు రాధీశ కళాశాలలో నేటిపిఆర్ ప్రభుత్వ కళాశాల ఇంటర్మీడియట్ 1950 1951లో భీమవరంలోని టి డబ్ల్యూ జి బి కళాశాలలో నేటి డిఎన్ఆర్ కళాశాల బిహెచ్ చేశాడు ఇంటర్ పూర్తవుగానే నల్ల సుబ్బారావు అమ్మాయమ్మ దంపతుల 5వ సంతానం వెంకటరమణమ్మతో పరిచయమైంది భీమవరంలో బిఏ పూర్తయ్యాక 1953 1955 మధ్యకాలంలో భీమవరంలో రాజమండ్రి ఆర్ట్స్ కళాశాలలో ట్యూటర్ గా పని చేశాడు కాలు పెట్టక మునుపే పెద్దమనిషి పట్టుదల కాలసర్పం నటన తదితర నాటకాలు రాశారు అప్పట్లో ఏయు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే చారిత్రాత్మక నవలల పోటీల్లో 1955 జనవరి నెలలో కొర్లపాటి శ్రీరామ్మూర్తి రచనకు బహుమతి లభించింది అనర్స్ చదువు కోసం విశాఖపట్నంలో కాలు మోపాడు 1957లో బిఏ ఆనర్స్ లో గోల్డ్ మెడల్ సాధించి చదువు పూర్తవగానే ఏయు శ్రీనాథుడు సాహిత్యం అనే అంశంపై పరిశోధక విద్యార్థిగా ఓ మెట్టు పైకెక్కారు 1959లో ఏయు లెక్చరర్ గా కొత్త బాధ్యతలు స్వీకరించాడు 1963లో తాను పరిశోధనకు ఎంపిక చేసుకున్న శ్రీనాథుడు కవిత సంపుతానికి మంచి గుర్తింపు లభించలేదు శ్రీరామ్ మూర్తి ఆంధ్ర విశ్వ కళాపరిషత్ తెలంగాణ శాఖలో 1959 నుండి 963 వరకు లెక్చరర్ గాను 1966 నుండి 1983 వరకు రీడర్ గాను 1983 నుండి 1989 వరకు ప్రొఫెసర్ గాను బాధ్యతలు నిర్వర్తించాడు 1979 నుండి 1982 వరకు మధ్యకాలంలో తెలుగు శాఖ అధ్యక్షునిగా వ్యవహరించాడు 1989లో ఆశ్చర్యునిగా పదవి విరమణ చేసిన తర్వాత 1990లో యూజీసీ ఏమి రీ ఇట్ ఇస్ ఫెలో గా నియమితులైన పరిశోధన కార్యక్రమాన్ని కొనసాగించినాడు నిరంతర అధ్యయనం పరిశోధన వ్యాసం గ్రంథ రచనం శ్రీరాముని నిత్య కృత్యాలు ఆకాశవాణిలో ఈయన చేసిన సాహిత్య ప్రసంగాలు లెక్కకు మిక్కిలిగా ఉన్నవి ఈయన పరిశోధన వ్యాసాలు ప్రముఖుల ప్రశంసలు అందుకున్నాయి ఈయన వ్రాసిన ఈర్ష అర్చన కళ శీలుడు అని పరిశోధనాత్మక గ్రంధానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి తెలుగులో మొట్టమొదటి డిలీట్ డబ్బులు ఇచ్చింది మరణము శ్రీరామ్ మూర్తి గారు 2011 జూలై 26న మరణించినాడు. ఈరోజు వీడి వర్ధంతి సందర్భంగా మరొక్కసారి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం అందరివాడు మీ కర్నాటి

## మంజీరా పైప్ లైన్ జంక్షన్ పాయింట్ నిర్మాణం పనులను సాయిబాబా నగర్ డివిజన్లో ప్రారంభించిన శ్రీ కొలను హనుమంత రెడ్డి.



ఈరోజు 292 డివిజన్ సాయిబాబా నగర్ లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి మంజీరా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే లక్ష్యంతో చేపట్టిన పైప్ లైన్ జంక్షన్ పాయింట్ నిర్మాణ పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు శ్రీధర్ బాబు సహకారంతో 50 లక్షల హెచ్ డి ఎఫ్ నిధులు మంజూరు చేయించి తన చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కుటుంబీకులు కాలనీవాసుల సమక్షంలో ప్రారంభించినారు ఈ పనులు పూర్తయిన అనంతరము సాయిబాబా నగర్ డివిజన్లో మంజీరా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మూడు రోజులకు ఒకసారి ప్రతి ఇంటికి మంజర తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు మన్యం రాజు, మైస గాని శ్రీనివాస్, ఆకుల హరికిరణ్, సోమన్న గారి శ్రీధర్ రెడ్డి భాస్కర్ రెడ్డి కరణ్ చందు నాగేష్ రెడ్డి రామచందర్ నరసింహారెడ్డి సత్తిరెడ్డి నందగోపాల్ ప్రసాద్ గఫ్ఫార్ మహిళా కాంగ్రెస్ నాయకు రాలులు, కార్యకర్తలు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

# కొండపల్లి శేషగిరిరావు గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు స్వర్గస్తులు కొండపల్లి శేషగిరిరావు గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం కొండపల్లి శేషగిరిరావు తెలంగాణ రాష్ట్రానికి చెందిన సుప్రసిద్ధ చిత్రకారుడు వీరి జననము 27 జనవరి 1924 మరణము 26 జూలై 2012 రోజున మరణించినాడు తెలంగాణ రాష్ట్రానికి చెందిన సుప్రసిద్ధ చిత్రకారుడు భారతీయ సంప్రదాయ చిత్రలేఖనంలో అద్భుతాలు సాధించిన వ్యక్తి జననం కొండపల్లి శేషగిరిరావు 27 జనవరి 1924 మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మండలం పెనుకొండ మరణం 26 జూలై 2012 ఇతర పేర్లు కొండపల్లి శేషగిరిరావు ప్రసిద్ధి సుప్రసిద్ధ చిత్రకారుడు భార్య కమలాదేవి తండ్రి గోపాలరావు తల్లి రామ చూడామణి జీవిత విశేషాలు శేషగిరిరావు 1924 జనవరి 27న వరంగల్ జిల్లా పెనుగొండ గ్రామంలో ఒక బ్రాహ్మణ భూస్వామ్య కుటుంబంలో జన్మించినాడు బెంగాల్ శాంతినికేతన్ లో చిత్రలేఖనం అభ్యసించి జేఎన్టీయూ ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో అధ్యాపకుడిగా వృత్తి జీవితం మొదలు పెట్టాడు అతని చిత్రలేఖనాస్త్రం అప్రతిహతంగా సాగింది అతని చిత్రాలలో శకుంతల దమయంతి రామాయణం వంటి పురాణాలు వివిధ సన్నివేశాలు పలువురి ప్రశంసలను అందుకున్నాయి డాక్టరేట్లు హంస అవార్డులతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదరించండి అతని చిత్రాలను దేశ పార్లమెంట్ రాష్ట్ర అసెంబ్లీ సాలార్జంగ్ మ్యూజియంలో ప్రదర్శించారు కోటి రత్నాల వీణ తెలంగాణలో 1000 స్తంభాల గుడి అరుదైన చారిత్రక కళా సంపదను చాటుతున్న వరంగల్ ప్రాంతంలో జన్మించిన కొండపల్లి శేషగిరిరావు చిన్నతనంలోనే ఆయనలోని సృజనాత్మకతను పరిశీలించిన ఆ పాఠశాల డ్రాయింగ్ మాస్టర్ దీన్ దయాల్ ఆనాడే కొండపల్లి గొప్ప కళాకారుడు అవుతారని గ్రహించారు చుట్టు వ్యాపించి ఉన్న కళా సంపద ఆయన కళాభిమానాన్ని తట్టి లేపింది వేయి స్తంభాల గుడిలోని ప్రతి స్తంభం ఆయనకు రోజుకో పాఠం చెప్పింది రామప్ప గుడి ఆయనని తన హృదయాలలో నింపుకోండి ఆ గుడిలోని శిల్ప సౌందర్యం శిల్ప క్షేత్రాల శిల్పకళ సొగసులను సుధీర్ గా సునిశిత అధ్యయనంతో తన సొంత చేసుకున్న కొండపల్లి వాటి నుండి పూర్తి పొంది కొన్ని వందల చిత్రాలలో ఆ శిల్పకలకు దర్పణం పట్టారు శిల్పుల మునగతాన్ని వారి అభిరుచులతో తొంగిచూసిన ప్రత్యేకతని విశిష్టతల్ని తాను అవగతం చేసుకోవడమే కాక ప్రజా బహుల్యానికి చాటే ప్రయత్నం చేశాడు తెలుగు చిత్రకళ ప్రపంచంలో ఓ వట వృక్షం చిత్రకళను అత్యంత కీర్తిని బహిర్ సౌందర్యాన్ని మాత్రమే కాకుండా ఆత్మ సౌందర్యాన్ని సమకూర్చిన కొండపల్లి శేషగిరిరావు భారతీయ ఇతిహాసాలను చిత్రిక పట్టడంలో శేషగిరిరావుది అందవేసిన చేయి ప్రకృతి చారిత్రక గాధలను ముఖ్యంగా కాళిదాసు అభిజ్ఞాన శకుంతలాన్ని ఆయన సజీవ చిత్రాలుగా మలిచారు ఆక్వా టెక్చర్ పెయింటింగ్ లకు ఆయన మార్గదర్శకుడిగా చెబుతారు లండన్ అమెరికా మాస్కో తదితర దేశాల్లో జరిగిన ఎగ్జిబిషన్లో శేషగిరిరావు చిత్రాలు ప్రదర్శితమయ్యాయి సాలార్జంగ్ మ్యూజియం సహా వాషింగ్టన్ డిసి లోని భారత రాయబార కార్యాలయం బిట్స్ బర్గ్ వెంకటేశ్వర స్వామి ఆలయాలకు ఆయన చిత్రాలు మరింత శోభను తీసుకువచ్చాయి అవార్డులు హైదరాబాద్ మైసూర్ అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్ ఏపీ లలిత కళా అకాడమీ అవార్డులను అందుకున్నాడు కేంద్ర మానవ శాఖ రక్షణ 1988లో ఏ మేరి టాస్ ఫెలోషిప్ ను తెలుగు యూనివర్సిటీ ద్వారా డాక్టర్ ఎట్న ఆయనకు అందజేశారు ప్రతిష్టాత్మక హంస అవార్డును కూడా

కొండపల్లి శేషగిరి రావు




చిత్రకారుడు

ఆయన అందుకున్నారు సురేఖ అనే పుస్తకాన్ని రాశాడు శత జయంతి ఆచార్య కొండపల్లి శేషగిరిరావు గారి శతజయంతి సందర్భంగా హైదరాబాద్ చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో 25 జనవరి 20 25 నుండి ఫిబ్రవరి 5వ తేదీ వరకు కొండపల్లి చిత్రాలను ప్రదర్శించారు ఈరోజు కొండపల్లి గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం అందరివాడు మీ కర్నాటి

# ప్రగాఢ కోటయ్య గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిది అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** స్వర్గీయ ప్రగాఢ కోటయ్య మా పద్మశాలి ముద్దుబిడ్డ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు పాదాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రగాఢకోటయ్య గారి జననము 26 జూలై 1915 మరణం 26 నవంబర్ 1995 ఒక భారత స్వాతంత్ర సమరయోధులు మరియు రాజకీయ నాయకుడు ఆయన 1990 నుండి 1995 వరకు ఎగువ సభలో పార్లమెంటు సభ్యునిగా పనిచేశారు ఆయన భారత దేశంలో చేనేత ఉద్యమానికి నాయకుడు పుట్టింది 1915 నిడబ్రోలు గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణం 26 నవంబర్ 1995 అప్పటికి వయసు 80 సంవత్సరము జీవిత భాగస్వామి ఇందిరా దేవి తల్లిదండ్రులు కోటమ్మ వీరభద్రుడు ప్రారంభ జీవితం మరియు విద్య ప్రకట కోటయ్య 1915 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా నిడుబ్రోలులోని పద్మశాలి కుటుంబంలో జన్మించినాడు అతను పొన్నూరులో తన పాఠశాల విద్యా పూర్తి చేశారు అతను మద్రాస్ టెక్స్టైల్ ఇనిస్ట్యూట్ నుండి టెక్స్టైల్ టెక్నాలజీని పూర్తి చేశారు కోటయ్య 1931 సంవత్సరంలో ఎస్ ఎస్ ఎల్ సి పూర్తి చేశాడు ఆయన మద్రాసులోని టెక్స్టైల్ ఇన్స్టిట్యూట్లో స్పిన్నింగ్ హ్యాండ్లూమ్ వీవింగ్ మరియు ప్రింటింగ్ లో సూపర్వైజర్ కోర్సులో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు అయ్యాడు కోటయ్య కాటన్ టెక్స్టైల్ ఇండస్ట్రీ సిటీ అండ్ విల్స్ ఆఫ్ లండన్ ఇనిస్ట్యూట్ కు సంబంధించిన కెమిస్ట్రీ సర్టిఫికెట్ పోలీసులు కూడా ప్రథమ శ్రేణిలో పోటీ చేశారు కోటయ్య 1952 నుండి 1962 వరకు ఉమ్మడి మద్రాసు రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ కు ప్రాతినిధ్యం వహిస్తూ శాసనసభ సభ్యునిగా పనిచేశాడు ఆయన 1967 నుండి 1972 వరకు ఆంధ్రప్రదేశ్ శాసనసభకు తిరిగి ఎన్నికయ్యాడు మరియు అనంతరం 1974 నుండి 1980 వరకు ఆంధ్రప్రదేశ్ శాసన మండల్లో పనిచేశారు ఆయన వివిధ శాసన ఉప సంఘాలలో పనిచేశారు మరియు ఏపీ రాష్ట్ర డ్రైనేజ్ బోర్డు మరియు జిల్లా నీటిపారుదల కమిటీలు సభ్యులుగా ఉన్నారు కోటయ్య 1948 నుండి 1974 వరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలు సభ్యులుగా ఉన్నారు అదనంగా ఆయన 1955 నుండి 1956 వరకు దాని కార్యవర్గంలో పనిచేశారు మరియు 1974 నుండి 1978 వరకు ప్రధాన కార్యదర్శి పదవి నిర్వహించారు కోటయ్య 1942 నుండి మద్రాస్ మరియు ఆంధ్ర రాష్ట్ర చేనేత కార్మికుల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు నాగపూర్ లో స్థాపించబడిన అఖిలభారత చేనేత కార్మికుల కాంగ్రెస్కు ఆయన ప్రధాన కార్యదర్శి పదవిని చేపట్టాడు కోటయ్య సత్యాగ్రహ ఉద్యమాలకు నాయకత్వం వహించాడు మద్రాస్ లో 75 రోజులపాటు ఆ తర్వాత ఆంధ్ర లో 20 రోజులపాటు నిరసనలు చేపట్టారు ఈ నిదర్శనం కారణంగా ఆయన అరెస్టు కోర్టు శిక్షణ ఎదుర్కొన్నారు ప్రగాఢ కోటయ్య రొం పేరు కాలువ నుండి సుమారు 16 వేల ఎకరాల భూమిని నిరుపేదలకు పంపిణీ చేశారు రాష్ట్రంలో ప్రభుత్వ భూముల పంపిణీకి అదే ప్రారంభబిందువుగా నిలిచి ఒక ఉదాహరణగా నిలిచింది చీరాలలోని రూమ్ పేరు భూములలో సాగునీటి సౌకర్యాలు కల్పించడంలో మరియు తోట వారి పాలెం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించడంలో కోటయ్య కీలక పాత్ర పోషించాడు అంతేకాకుండా చీరాల తాలూకాలోని పొందేరు కాలువకు తూర్పున ఉన్న అనేక గ్రామాలలో విలాజిమంది మీద రైతుల ఆర్థిక ఉన్నతికి ఆయన తోడ్పడ్డాడు ఆయన సహకార సంఘాల ఇన్స్పెక్టర్గా కూడా పనిచేశారు ఆ సమయంలో నేత కార్మికులు ఎదుర్కొంటున్న సవాళ్లను మరియు సహకార సంఘాలు విఫలమవ్వడానికి గల కారణాలను అధ్యయనం చేశాడు కోటయ్య రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మికుల సమావేశంలో నిర్వహించి మరిన్ని సహకార సంఘాలను స్థాపించాలని వారికి ప్రోత్సహించాడు మురుగునీటి పారుదల సౌకర్యాలు అభివృద్ధి 1964లో కృష్ణ పశ్చిమ దళిత లోని సాగునీటి భూములకు మురుగునీటి పారుదల సౌకర్యాలు కల్పించాలని ఆయన పూర్వక సమయంలో చీరాల బాపట్ల ప్రాంతాల్లోని మురుగునీటి భూములు వరదల్లో మునిగిపోయాయి దాని ఫలితంగా మిత్ర కమిటీ ఏర్పాటు ఆ నివేదికను పక్కన పెట్టారు మళ్ళీ 1969లో మే నెలలో చీరాల ప్రాంతంలో అపూర్వమైన వరదలు సంభవించి పొలాల్లో పనిచేస్తున్న రెండు వేల మందికి పైగా ప్రజలు సముద్రంలో కొట్టుకుపోయారు ఆ సమయంలో అప్పటికేంద్ర నీటిపారుదల శాఖ మంత్రి డాక్టర్ కే ఎల్ రావు చీరాలను సందర్శించినప్పుడు కోటయ్య మిత్ర కమిటీ సిఫార్సులను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు అంతేకాకుండా మురుగునీటిపారుదల సౌకర్యాలు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుండి మూడు కోట్ల రుణాన్ని అక్కడికక్కడే ప్రకటించేలా చేశాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మురుగునీటి సెస్ చట్టం చేయబడింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మురుగునీటి బోర్డు ఏర్పాటు చేశారు క్రిష్ణా మరియు గోదావరి డెల్టాలలో మురుగునీటి సౌకర్యాలు మెరుగుదల కోసం పథకాలను చేపట్టారు ఇతర కార్యక్రమాలు అప్పటి చీరాలలోని విఆర్ఏ కళాశాల ప్రస్తుతం వీఆర్ఎస్ అండ్ వైఎస్ఆర్ కళాశాల పాలకవర్గ సభ్యులు దానికోసం 60 ఎకరాలకు పైగా భూమిని సంపాదించడంలో సహాయపడ్డాడు గుంటూరు స్థానిక బోర్డులు నియోజకవర్గ నుండి ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనేట్ సభ్యులు గా ఒక పర్యాయం పదవిని చేపట్టాడు చీరాలలోని ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య యొక్క పూర్తి పరిణామ కాంస్య విగ్రహ ప్రతిష్టాపనకు బాధ్యత వహించాడు బండ్ల వెంకటేశ్వరరావు గారు నిర్వహణలో వేటపాలెంలో జూనియర్ కళాశాల ను ప్రారంభించడానికి బాధ్యత వహించాడు దివంగత ఉమ్మిటి శివయ్య కుటుంబ సభ్యులు మరియు బంధువుల ఆర్థిక సహాయంతో వేటపాలెంలో ఎస్ యు ఎస్ ఐ పి ఐ ని ప్రారంభించాడు చీరాల వద్ద ఆంధ్రకేసరి ప్రకాశం జూనియర్ కళాశాల స్థాపించి స్నేహితుల సహకారంతో ఆంధ్రకేసరి ప్రకాశం ఎడ్యుకేషన్ సొసైటీని ఏర్పాటు




చేశాడు విద్యాసంస్థలు 1992లో ప్రగడ కోటయ్య గారి జ్ఞాపకార్థం శ్రీ ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైన్ రూమ్ టెక్నాలజీని స్థాపించాడు భారత ప్రభుత్వ హస్త పరిశ్రమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని చేనేత అభివృద్ధి కమిషనర్ పర్యవేక్షణలో ఉన్న భారతదేశంలోని ఎనిమిది సంవత్సరాల లో ఈ సంస్థ ఒకటి ఈరోజు పరగడ కోటయ్య గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ పాదాభివందనాలు తెలుపుతూ మా పద్మశాలి ముద్దుబిడ్డ భారత దేశంలోనే ఒక వెలుగు వెలిగిన నా జాతి బిడ్డ నా నేత బిడ్డ నా చేనేత బిడ్డ అని చెప్పుకోవడానికి సంతోషిస్తున్నాను హర్షిస్తున్నాను గర్విస్తున్నాను ఆనందం వ్యక్త పరుస్తా ఉన్నాను పరగడ కోటయ్య గారు మీరు చూపించిన మార్గంలో మా జాతి అంతా మా నేత అంతా మా చేనేత అంతా కలిసికట్టుగా పద్మశాలీల మందిరం కూడా ఉభయ రాష్ట్రాలు అనగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల పద్మశాలి సోదరులు నేత కార్మికులు చేనేత కార్మికులు పద్మశాలి రాజకీయ నాయకులు చేనేత రాజకీయ నాయకులు అందరు కూడా కలిసికట్టుగా స్వర్గీయ ప్రగడ కోటయ్య గారి అడుగుజాడల్లో మరియు వీరికంటే పెద్ద నాయకుడు మన తెలంగాణలో పుట్టిన బిడ్డ తెలంగాణ కోసం దిగించుకోట్లాడిన బిడ్డ తొలిదశ మలిదశ ఉద్యమంలో తన వయసు 97 సంవత్సరములను కూడా లెక్కచేయకుండా ఎముకలు పూరితే చలిలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ కోసం ధర్నా చేసిన మా పద్మశాలి ముద్దుబిడ్డ మా జాతి బిడ్డ కొండ లక్ష్మణ్ బాపూజీ గారి యొక్క అడుగుజాడల్లో వారు చూపిన మార్గంలో అందరము నడుచుకోవాలని వీరిద్దరి ఆశయాలను నెరవేర్చాలని స్వర్గీయులు ప్రగడ కోటయ్య గారి మరియు స్వర్గీయులు తెలంగాణ ముద్దుబిడ్డ తెలంగాణ సమాజం తెలంగాణ జాతిపితగా పిలువబడు కొండా లక్ష్మణ్ బాపూజీ గారి ఆశయాలను వారి యొక్క ఆలోచనలను వారి ఆలోచనలను ఇరు రాష్ట్రాల పద్మశాలి సోదరులు సోదరీమణులు పద్మశాలి, విద్యార్థిని విద్యార్థులు మేధావులు కవులు కళాకారులు ఉద్యమకారులు స్వాతంత్ర సమరయోధులు అందరు ఏకతాటిపై పయనిస్తూ రాబోయే రోజుల్లో కాబోయే ఎమ్మెల్యేలుగా ఎమ్మెల్సీలుగా ఎంపీలుగా మన పద్మశాలి జాతి నుండి యువకులు ముందుకు రావాలని కోరుకుంటూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు కర్నాటి

## ఎస్ ఐ ఆర్ ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే కార్యక్రమంలో భాగంగా బి ఎల్ ఏ సమన్వయ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం జులై 26** తేదీ 26 జూలై 2026 ఆదివారం రోజున రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం మన్సాన్పల్లి గ్రామంలో ఎస్ ఐ ఆర్ స్పెషల్ ఇంటెన్సియో రివిజన్ ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే కార్యక్రమంలో భాగంగా బి ఎల్ ఏ బూతు లెవల్ ఏజెంట్ లతో సమన్వయ కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొక్క జంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, మహేశ్వరం మండల ఎస్ఐఆర్ ఇన్చార్జ్ మదన్ పాల్ రెడ్డి, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్వరం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ఉప్పుగడ్డ గ్రామ సర్పంచ్ రాజు నాయక్, గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, కొళ్ల పడకల్ సర్పంచ్ చేపొంగి ప్రవీణ్, తుమ్మలూరు ఉపసర్పంచ్ సంగారెడ్డి, సుభాన్ పూర్ ఉప సర్పంచ్ బొల్లు కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం నియోజకవర్గం అధ్యక్షులు నడికుడా శివ, మహేశ్వరం నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రమోహన్, శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, మన్సాన్పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీశైలం, నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు రాజు, కల్వకోల్ కంటెస్టెంట్ సర్పంచ్ తిరుమల సుధాకర్, బూతు లెవల్ ఏజెంట్ మైపాల్ రెడ్డి, గట్టుపల్లి బూతు లెవెల్ ఏజెంట్ మొహమ్మద్ సాబీర్, నందుపల్లి బూతు లెవెల్ ఏజెంట్ మహమ్మద్ షరీఫ్, నాగారం బూతు లెవెల్ ఏజెంట్ మహమ్మద్ అన్వర్ ఖాన్, మహేశ్వరం బూత్ లెవెల్ ఏజెంట్లు గదగూటి జంగయ్య ముదిరాజ్, కాకి శివరామకృష్ణ ముదిరాజ్, కాకి మల్లేష్ ముదిరాజ్, ముచ్చింతల శ్రీను, మొహబ్బత్ నగర్ బూతు లెవెల్ ఏజెంట్ శివ, తదితరులు పాల్గొన్నారు .

## 294 బహుదూర్ పల్లి 54వ ఉచిత వైద్య శిబిరాల గౌరవ అతిథి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్.



**మహాన్ న్యూస్ జూలై 26 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 294 డివిజన్ బహుదూర్ పల్లి గ్రీన్ హిల్స్ కాలనీ 54వ ఉచిత వైద్య శిబిరం తెలంగాణ స్టేట్ ప్రోటోకాల్ మరియు కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన వైద్య శిబిరానికి గౌరవ అతిథులుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ మరియు కుత్బుల్లాపూర్ ఇన్చార్జ్ శ్రీ కొలను హనుమంత రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు నాయకులు బొంగునూరు కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ఈ వైద్య శిబిరం 54వది మానవసేవయే మాధవసేవ అని నీ బృహత్తర కార్యక్రమాన్ని ప్రజలు సగౌరంగ సద్వినియోగం చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నాయకులు భూపతి రెడ్డి, శ్రీధర్ రెడ్డి... గ్రీన్ హిల్స్ కాలనీవాసులు టీం బి కే ఆర్ సభ్యులు క్రియాశీల నాయకులు నాయక రాలులు పార్టీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది డాక్టర్లు నర్సులు ఫార్మాసి వాళ్లు అంబులెన్స్ వార్లు తదితరులు పాల్గొన్నారు.

## భారత రైల్వేలో కొత్త శకం..

భారత రైల్వే చరిత్రలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. దేశీయంగా అభివృద్ధి చేసిన తొలి హైడ్రోజన్ రైలు తన ప్రయోగాత్మక పరుగును విజయవంతంగా పూర్తి చేసింది. 10 కోచ్‌ల ఈ రైలు 1,200 కిలోమీటర్లకు పైగా ప్రయాణించి, ఏకంగా 3,200 లీటర్ల డీజిల్ వినియోగాన్ని ఆదా చేసినట్లు రైల్వే మంత్రిత్వ శాఖ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ రైలు ప్రయాణ సమయంలో కర్బన ఉద్గారాలకు బదులుగా కేవలం నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేయడం దీని ప్రత్యేకత. హైడ్రోజన్, ఆక్సిజన్ మధ్య రసాయన చర్య ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుంటూ ఈ రైలు నడుస్తుంది. దీనివల్ల పొగ గానీ, కర్బన ఉద్గారాలు గానీ వెలువడవు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రైలు రవాణా వ్యవస్థల్లో ఇది అత్యంత పర్యావరణ హితమైనదిగా నిలుస్తోంది. ఈ రైలులో 2,400 కిలోవాట్ల మొత్తం శక్తిని అందించే రెండు హైడ్రోజన్ పవర్ కార్లు, లిథియం ఐరన్ ఫాస్ఫేట్ బ్యాటరీలు, హైడ్రోజన్ సిలిండర్లు ఉన్నాయి. ప్రస్తుతం జింద్ - సోనిపట్ మధ్య ఈ రైలును విజయవంతంగా నడిపారు. త్వరలోనే ఢిల్లీ మార్గంలోనూ దీని ప్రయోగాత్మక పరుగులు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ, ఈ రైలు సాంకేతికత పూర్తిగా స్వదేశీ అని, 'ఆత్మనిర్భర్ భారత్' దార్శనికతకు ఇది నిదర్శనమని అన్నారు. ఈ టెక్నాలజీకి సంబంధించిన మేధో సంపత్తి హక్కులను (ఫ్రా తీఅస్త్రష్ట్రం) భారత్ నిలుపుకుందని, భవిష్యత్తులో ఇతర దేశాలకు ఎగుమతి చేసేందుకు మార్గం సుగమం అయిందని ఆయన వివరించారు.

## కార్గిల్ వీరుల శౌర్యం దేశానికి స్ఫూర్తి'

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా భారత సాయుధ దళాల వీర జవాన్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాళులర్పించారు. దేశ భద్రత కోసం అసాధారణ

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551